




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 26 | అక్టోబర్ | 2023 | పేజీలు : 10


# ఉమ్మడి జిల్లాలో పది స్థానాలూ బీఆర్ఎస్‌వే

**రేపు సిఎం సభను జయప్రదం చేయండి**
**ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**
**దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయిస్తానని హామీ**



**కూసుమంచి, అక్టోబర్ 25 ( మనం న్యూస్ ):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను బిఆర్ఎస్ గెలుచుకుంటుందని ఎంఎల్సి తాతా మధు, పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే సిఎం సభను జయప్రదం చేయాలని వారు కోరారు. కూసుమంచి మండలం జిల్లెచెరువు గ్రామంలో సీఎం సభ ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. అనంతరం సభా ప్రాంగణంలోనే జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తుమ్మలకు ,పొంగులేటికి ,గతంలో కేసీఆర్ మంచి స్థానం కల్పించినారని, దానిని వాళ్ళు నిలుపుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో 70 నుండి 80 స్థానాలు బిఆర్ఎస్ గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. కొంతమంది దొంగలు ,దోపిడి దారులు, బందిపోట్లు, పోయినంత మాత్రాన పార్టీకి నష్టం ఏమీ జరగదని తెలిపారు. తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, గ్రామాల్లో నిత్యం కరెంటు సమస్య లేకుండా ఇచ్చింది కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో మళ్లీ గెలిచేది కందాల ఉపేందర్ రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు. పదవుల కోసం పార్టీలు మారిన వారి వలన ,గతం నుండి పనిచేసిన కాంగ్రెస్ వారికి అన్యాయం జరిగిందని తెలిపారు. వారికి తన్నులాటులు, గుద్దులాటలు ,గొడవలు అవుతున్నాయని విమర్శించారు. ఈ నెల 27న జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలయ్యాక వెంకటాయపాలెం గ్రామానికి మండల కేంద్రంగా మారుస్తామని కందాళ తెలిపారు. ప్రజాబీష్టం 2లో..

# అభ్యర్థుల ఎంపికలో జాప్యం

**పోటీలో నిలబడే అభ్యర్థుల మధ్య డైలమా**
**రేగాను ఢీకొట్టే కాంగ్రెస్ నాయకుడు ఎవరో..?**







**మణుగూరు, అక్టోబర్ 25 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఒక ప్రత్యేక స్థానం ఉంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు అధికంగా ఉన్న పినపాక నియోజకవర్గం రెండు మూడు పర్యాయాలు సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుని ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకున్నారు. ఈసారి పినపాక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరపున 17 మంది ఆశావాహులు అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఏఐసిసి అధిష్టానం రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ సర్వేల ప్రకారం పొంగులేటి వర్గంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక నియోజక వర్గానికి రాజకీయ గురువుగా పేరుగాంచిన చందా లింగయ్య కుమారుడు డాక్టర్ చందా సంతోష్ ఇరువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గం మొత్తం కూడా ఒకవైపు మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరోవైపు చందా సంతోష్ ఇరువురు గడపగడపకు కాంగ్రెస్ ద్వారా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అదే సమయంలో అసెంబ్లీ టికెట్ ఎవరికి ఇస్తారనేది అర్థం కాని ప్రశ్న. అధికార పార్టీ నుండి సీఎం కేసీఆర్ సిట్టింగ్ లకి అసెంబ్లీ టికెట్ కేటాయింపులు చేశారు. పినపాక నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా రేగా కాంతారావు ప్రచారంలో ముందున్నారు. కాంగ్రెస్ మాత్రం ఇంకా అభ్యర్థిని ప్రకటించ లేదు. మొదటి జాబితాలో 2లో..

# ఇది అభివృద్ధికి.. అహంకారానికి జరుగుతున్న యుద్ధం..

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం, అక్టోబర్ 25(మనం న్యూస్):** ఖమ్మం అభివృద్ధికి, ఓ పెద్ద మనిషి అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధమని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ నందు ప్రముఖ న్యాయవాది మల్లాది వాసుదేవరావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరాభివృద్ధికి ఒక పెద్ద మనిషి అహంకారానికి మధ్య జరిగిన పోరు అని మంత్రి అన్నారు. కేవలం రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం జరుగుతున్న పోరాటంలో అభివృద్ధే గెలుస్తుందన్నారు. ఖమ్మం ప్రజలను నా కుటుంబ సభ్యుల వలె చూసా. ఇక్కడ ప్రజలు నా అన్నలు, తమ్ములు, అక్కా చెల్లెళ్ళు అని అన్నారు. నా రాజకీయ జీవితంలో ఇక్కడ కానీ, జిల్లా వ్యాప్తంగా కానీ పని చేసిన అధికారులైన, చిన్నా, సన్న ఉద్యోగులనైనా చాలా గౌరవంతో పలకరించానే తప్ప ఎప్పుడూ మాటలు తులనాడలేదన్నారు. ఇక్కడ ఒక నాయకుడు కాంగ్రెస్ అధికారంలోకి వేస్తే పోలీస్ లను జిప్ ల ముందు పరిగెత్తిస్తానంటూ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అప్పుడు అధికారం వచ్చేసినట్లు భావించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. నన్ను ఖాసిం రజ్వీతో పోల్చడం హాస్యాస్పదం గా ఉందని, ఎక్కడ ఏ అన్యాయం చేశానో.. రజాకార్ల పాలన ఎప్పుడూ చేశానో చెప్పాలన్నారు. నువ్వు అన్న పదానికి దమ్ముంటే నిరుపించాలని తుమ్మలకు సవాల్ విసిరారు. నా నిజాయితీ, నా వ్యక్తిత్వం ప్రజలకు తెలుసు.. ఎవ్వరిని ఒక్క పైసా అడగలేదు.. ఎవరి దగ్గర ఏమి ఆశించలేదు.. కేవలం అభివృద్ధి, సంక్షేమం పై 2లో..

# శాసనసభ్యుడిగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి

**జడ్పీ చైర్మన్ గా ఉండి మధిర అభివృద్ధికి కృషి చేశా**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల రాజు**



**మధిర, అక్టోబర్ 25(మనం న్యూస్):** శాసనసభ్యుడిగా ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలని, జెడ్పీ ఛైర్మన్‌గా మధిర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. బుధవారం తన పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధిర మండల పరిధిలోని రామచంద్రా పురంలో ఎన్నికల ప్రచార ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కమలరాజు మాట్లాడుతూ తనకిచ్చిన జిల్లా పరిషత్ చైర్మన్ అవకాశం తో మధిర ను అభివృద్ధి చేశాను అని, ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తే అబివృద్ధినీ మరింత ముందుకు నడిపిస్తానని తెలిపారు. బోడిపూడి వెంకటేశ్వరరావు, శీలం సిద్ధా రెడ్డి, 2లో..

# నిత్యం మీకోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి, అక్టోబర్ 25(మనం న్యూస్):** నిత్యం మీలో మీ కుటుంబ సభ్యుడిగా మీకోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి దీవించండి అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 6 ,7 ,18, 19 ,23, 22 20, 21 ,8 ,9 ,వార్డుల్లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లోని అభివృద్ధి పనులు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం తో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, సత్తుపల్లి అభివృద్ధిలో భాగంగా 100 పడకల ఆసుపత్రి, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, సువిశాలమైన సత్తుపల్లి అర్బన్ పార్క్, క్రిస్టియన్ సోదరుల సౌకర్యార్థం క్రిస్టియన్ భవన నిర్మాణం రెండు కోట్ల రూపాయలతో షాదిఖాన్ నిర్మాణం, రజక సోదరులకు సాకలి ఐలమ్మ భవన నిర్మాణం తో పాటు ఈ ప్రాంత లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయ నిర్మాణంతోపాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నర్సింగ్ , పాలిటెక్నిక్, కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మీ కళ్ళముందే జరిగిన అభివృద్ధి కనపడుతుందని మీలో ఒకటిగా నిత్యం మీతో ఉండి పనిచేసే సేవకుడు గా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు, నవంబర్ 30 న ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రతి మహిళలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కెసిఆర్ ఆరోగ్య రక్ష కింద 15 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, సౌభాగ్య లక్ష్మి పేరుతో అర్హులైన పేద మహిళలకు ప్రతినెల 3000 రూపాయల జీవన భృతి, రేషన్ కార్డు కలిగివున్న 93 లక్షల మందికి కేసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పేరుతో ప్రమాదం శాస్తూ మరణిస్తే ఐదు లక్షల వరకు జీవిత బీమా సౌకర్యం, ఆసరా పింఛన్ పెంపు, రేషన్ కార్డు దారులకు అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం పంపిణీ రైతులకు రైతుబంధు కింద 16,000 , పేదింటి ఆడబిడ్డ పెళ్ళికానుకగా లక్ష 16 వేల రూపాయలు, అందజేసే కార్యక్రమాన్ని వచ్చే సంక్రాంతి నుంచి అమలపరచడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ, స్థానిక వార్డు కౌన్సిలర్లు, అమరవరపు కృష్ణారావు విజయనిర్మల, నడ్డి ఆనందరావు జమలమ్మ, షేక్ చాంద్ బాషా, యువజన విభాగ అధ్యక్షులు వల్లభనేని పవన్, వార్డు ఇన్చార్జులు , బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,......



## చేయూత మోటర్ ఆటో మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద మద్దతు

### అసోసియేషన్ పనులకు సత్తుపల్లిలో స్థలాన్ని కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ

**సత్తుపల్లి, అక్టోబర్ 25(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలోని చేయూత మోటర్ ఆటో మెకానికల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి స్వచ్ఛంద మద్దతును ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి తెలుపుతామంటు ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట పాల్గొన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభివృద్ధిపై వారికి సంపూర్ణ నమ్మకం ఉందని, రానున్న రోజుల్లో అభివృద్ధి కొనసాగింపు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తోనే సాధ్యమని విశ్వసిస్తూ తమ అసోసియేషన్ అందరి అంగీకారంతో సంపూర్ణ మద్దతును తెలుపుతున్నామన్నారు.ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు, అసోసియేషన్ బాధ్యులు, ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తో పాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు,.....

## బిఆర్ఎస్ లో భారీ చేరికలు

### కందాల సమక్షంలో నేలపట్ల గ్రామవాసుల చేరిక

**కూసుమంచి ,అక్టోబర్ 25 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాలు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంక్షేమంలో ఈరోజు రామలీల పంక్షన్ హల్ నందు పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శేఖర్ , నేలపట్ల ఎంపీటీసీ వెంకులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా, చాట్ల పరుశురాం ,రామసాయం బాలకృష్ణారెడ్డి, అంబాల శ్రీనివాస్ , మల్లేడు వెంకటేశ్వరరావు, కొక్కిరేణి సీతారాములు, జై చంద్రారెడ్డి , వాసంశెట్టి వెంకటేశ్వర్లు, వడిత్య బాలకృష్ణ, కిషన్ నాయక్, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## సత్తుపల్లి పట్టణంలో సండ్ర వినూత్న ప్రచారం

**సత్తుపల్లి, అక్టోబర్ 25(మనం న్యూస్):** నవంబర్ 30న సత్తుపల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి పట్టణంలోని బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వినూత్న ప్రచారం నిర్వహించారు. స్థానిక మాధురి మెడికల్ షాప్ సెంటర్ నుంచి బస్టాండ్ రింగ్ సెంటర్ మీదుగా పాత సెంటర్ వరకు షాప్ టు షాప్ ప్రచార నిర్వహించారు, ఈ సందర్భంగా చెప్పులు కుట్టే వ్యక్తి వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరించి కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యసించారు, అనంతరం షాపులు పనిచేసే వర్కర్లతో పాటు షాపు యజమానులతో తోపుడు బండి వ్యాపారులను ప్రతి ఒక్కరిని నవ్వుతూ పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ, బీఆర్ఎస్ యువజన విభాగ నాయకులు వల్లభనేని పవన్, పలువురు వార్డు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సండ్ర వెంకట వీర అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,......



## అభ్యర్థుల ఎంపికలో జాప్యం..

(మొదటి పేజీ తరువాయి)

పినపాక అభ్యర్థి పేరు లేదు. ఇంకా జాప్యం చేస్తుండడంతో ఆశావహులంతా మదనపడుతున్నారు. పోటీలో నిలబడుతున్న అభ్యర్థులు ప్రచారానికి గడపగడపకు వెళ్ళినప్పుడు మీలో ఎవరికి టికెట్ వస్తుందని ప్రజలు అడిగితే సరియైన సమాధానం చెప్పలేకపోతున్నారు.

**రేగా కాంతారావు ను ఢీకొట్టే నాయకుడు ఎవరు ?**

రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పినపాక నియోజకవర్గం నుండి రేగా కాంతారావు పోటీలో ఉండగా ఆయన ఢీకొట్టే నాయకుడు కాంగ్రెస్ నుండి ఎవరు అనేది తెలియాల్సి ఉంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం నుండి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోటీలో ఉన్న 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి అదే ఎన్నికల్లో హస్తం గుర్తు ద్వారా పోటీ చేసిన రేగా కాంతారావు పై ఓడిపోయారు. ప్రస్తుతం అధికార పార్టీ మీద ప్రజలు కాస్త గుర్రు గా ఉన్నారని కాంగ్రెస్ నే గెలిపిస్తారని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు పినపాక నియోజకవర్గానికే రాజకీయ గురువుగా ఉన్న చందా లింగయ్య కొడుకు డాక్టర్ చందా సంతోష్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. కాంగ్రెస్ తరపున డాక్టర్ చందా సంతోష్ పోటీ చేస్తే చందా లింగయ్య అనుభవం ద్వారా నియోజకవర్గానికి మంచి జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ద్వారా కొత్త అభ్యర్థిగా డాక్టర్ చందా సంతోష్ పోటీలో నిలబడితే గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. మొత్తానికి ఎవరికి టికెట్ ఇస్తారనేది ఇంకా సమయం పట్టే అవకాశముంది.

## శాసనసభ్యుడిగా ఒక్కసారి...

(మొదటి పేజీ తరువాయి)

కట్టా వెంకటనర్సయ్య, కొండబాల కోటేశ్వరరావు లాంటి మహానుబావులను ఆదర్శంగా తీసుకొని మధిర ను అభివృద్ధి చేస్తానన్నారు. దళితదొరలను శాసన సభ్యులు గాఎన్నుకుంటే సామాన్యులను పట్టించుకోరని, తనను గెలిపిస్తే సామాన్యులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాలకోటేశ్వరరావు మాట్లాడుతూ తమ పార్టీ బలం మధిర నియోజకవర్గంలో రెండింతలు అయిందని, ఒక్క అవకాశం ఇచ్చి లింగాల కమల్ రాజుని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో పదికి పది...

(మొదటి పేజీ తరువాయి)

మేరకు సుబ్లేడును గాని, బచ్చోడును గాని మండల కేంద్రంగా చేస్తామన్నారు. సిఎం కేసీఆర్‌తో మాట్లాడి పాలేరు నియోజకవర్గానికి దళిత బంధు పథకాన్ని వర్తింపచేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ పిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ , రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు ,కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, రామ సహాయం బాలకృష్ణారెడ్డి ,మల్లేడు వెంకటేశ్వరరావు, జల చెరువు ఎంపిటిసి అంబాల ఉమా శ్రీనివాస్, చాట్ల పరశురాం, గోపి రాము, కొక్కిరేణి సీతారాములు, కందుల వెంకటనారాయణ, ఓ శ్రీనివాసరెడ్డి , మోరే ప్రశాంత్ , జయచంద్ర రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు వడితే బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇది అభివృద్ధికి..అహంకారానికి...

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే దృష్టి పెట్టానని పేర్కొన్నారు. మిమ్మలని నమ్మిన వ్యక్తులను మోసం చేయడంలో మీకంటే దిట్ట ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు..? బిఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసింది మీకు.. ఒకప్పుడు నాపై ఓడిపోయిన వ్యక్తిని కేసీఆర్ దగ్గరకు తీసి మీకు మంత్రి పదవి ఇచ్చి, ఎమ్మెల్సీ ఇచ్చి, పాలేరు ఉప ఎన్నికలో నిలబెట్టి గెలిపించారు. ఏం తక్కువ చేసింది మీకు..?పదవులు అన్ని దర్జాగా అనుభవించి నేడు నిస్సిగ్గుగా బిఆర్ఎస్‌పై, ప్రభుత్వంపై ఎలా మాట్లాడగలుగుతున్నారని ప్రశ్నించారు. మీకు పాలేరు టికెట్ ఇవ్వలేదని కేసీఆర్‌ని తిడతావా.. మీకు టికెట్ ఇస్తే మంచి ప్రభుత్వం.. ఇవ్వకుంటే నిరంకుశ ప్రభుత్వమా..?గోదావరి జలాలతో పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అన్న పెద్ద మనిషికి ఖమ్మం ప్రజల కాళ్ళతో ఏం పనో ఆయనకే తెలవాలన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ద్వారా నాన్న ప్రతి పుట్టిన రోజు వారి వయసు ఎంతో అన్ని లింబ్స్ ఉచితంగా అందిస్తున్నమన్నారు. ఈ సందర్భంగా వాసుదేవ రావు పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మల్లాది వాసుదేవ్ రావు అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, వెంకట్ రెడ్డి , కార్యదర్శి ముత్తయ్య, హరిబాబు, కొండల్ రావు, మేకల భిక్షయ్య, వేములపల్లి వెంకటేశ్వరరావు, తవిడిశెట్టి హనుమంతరావు, పొట్ల శ్రీకాంత్, వల్లభనేని రామారావు, పగడాల నాగరాజు, కొండపల్లి శ్రీనివాస్, మాటూరి లక్ష్మీ నారాయణ, రామ కృష్ణ, ధర్మా రావు, తాటిబండ రఘునందన్, కోటేశ్వర రావు, పాలడుగు నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సుధాకర్

**సత్తుపల్లి, అక్టోబర్ 25(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణం పరిధిలోని స్థానిక, ఎమ్మార్ గార్డెన్స్ లో బుధవారం, భీమిరెడ్డి సుధాకర్ రెడ్డి కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నవ దంపతులు నిఖిల్ రెడ్డి – దీప్తి నవ దంపతులను ఆశీర్వదించిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఈ కార్యక్రమంలో ఆయన వెంట, మందపాటి ముత్తా రెడ్డి , కొత్తూరు కోటేశ్వరరావు , మానస నాని , ధరావత్ నాగరాజు , ప్రసాద్ యాదవ్ , యంగల సురేష్ , తదితరులు పాల్గొన్నారు....

# మన బిడ్డల భవిష్యతేంటి..?

## ...తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించిన యర్రబోయినపల్లి యువత

**కల్లూరు, అక్టోబర్ 25( మనం న్యూస్):** మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ విద్యానగర్ నందు గ్రామ యువత ఆధ్వర్యంలో మన బిడ్డల భవిష్యత్?అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడిపల్లి బాబు (ఏ యస్ ఐ), పాముల ప్రకాషరావు(టీఎస్ఎన్ పి డి సి యల్ రిటైర్డ్ అకౌంట్స్ ఆఫీసర్) నామా పురుషోత్తం (ఉమ్మడి ఖమ్మం జిల్లా మనం దినపత్రిక బ్యూరో), ఉపాధ్యాయులు గుర్రాల సుధీర్, బొడ్డు చుక్కారావు, తడికమళ్ల వెంకటేశ్వర్లు, నల్లగట్ల మధు పాల్గొని పిల్లలకు తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అనేక రకాలైన ఆకర్షణీయమైన వ్యసనాలు ఉంటాయని మద్యం, ఫోన్ ఎడిక్షన్, ఆపోజిట్ జెండర్ అట్రాక్షన్ యుక్త వయస్సు పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నాయని, పిల్లలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తల్లిదండ్రులు ఆదర్శవంతమైన జీవనం గడిపితే పిల్లలు విలువలతో కూడిన విద్యాభ్యాసం నేర్చుకుంటారని పేర్కొన్నారు .కష్టపడి చదివే వారికి ఎప్పుడు మంచి అవకాశాలుంటాయని పేదరికం చదువుకు అడ్డు కాకూడదని మాస్ సేవా సమితి అవకాశాలను అందుకొని సరైన వృత్తిని ఎంచుకోవడం కోసం విద్యార్థులకు అవగాహన కల్పించడానికి తగిన



సహాయం చేయడానికి ముందుందని అన్నారు. బాల్యంలో ఉన్న తమ పిల్లల పై తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏ రంగంలో పిల్లలు రాణిస్తారో గమనించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. యర్రబోయినపల్లి గ్రామం విప్లాత్మకమైన వేదిక ను ఏర్పాటు చేసి విద్య పై తగిన దృష్టి పెట్టిందని బాల్యంలో తగిన అభ్యసన జరిగితే యుక్త వయసులో అభ్యసన పై సరైన ముద్ర వేస్తుందని ఉద్యోగం వచ్చేవరకు వెనక్కి తిరిగి చూసుకునే పని లేదని అన్నారు.పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారని, నిరంతరం తల్లిదండ్రులు ఆరా తీస్తూ ఉండాలని, అవసరం మేరకు పాఠశాల ఉపాధ్యాయులను కలుసుకోవాలని, విద్యార్థులు పాఠశాల సమయం తరువాత కూడా పుస్తక అభ్యసనం చేసేలా చూడాలని సూచించారు. చినిగిన



చొక్కనైన తొడుక్కో కానీ విద్యను నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. తమ బిడ్డల శ్రేయస్సే పరమావధిగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా కమిటీకి మనం దినపత్రిక బ్యూరో ఇన్‌ఛార్జి మూడు వేల రూపాయలను విరాళంగా అందచేశారు. అనంతరం గ్రామస్థులు ముఖ్యఅతిథులను శాలువాలతో సన్మానించారు. తమ పిల్లల భవిష్యత్ కోసం సలహాలు సూచనలు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల వ్యూహాలపై మున్నూరుకాపు సంఘం నాయకుల సమావేశం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 25 (మనం న్యూస్):** ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో మున్నూరుకాపులు ఎటువైపు, వ్యూహం ఎలా ఉండాలనే అంశంపై సంఘం కాచిగూడ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుదవారం చర్చించారు. రామయ్య దర్శనార్థం భద్రాచలం విచ్చేసిన శ్రీనివాస్ తో మండల మున్నూరు కాపు సంఘ నాయకులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మున్నూరు కాపు సంఘం ఎలా ముందుకు వెళ్ళాలి, సార్వత్రిక ఎన్నికలలో సంఘం పనితీరు, మండల కమిటీకి రాష్ట్ర నాయకత్వం తరపున ఏవిధంగా సహాయపడతాం అను విషయాలపై దిశానర్దేశం చేశారు. అతి త్వరలో ఎన్నికలలో మద్ధతు గురించి మరొక సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ ని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు వారాల కనకారావు శాలువాతో సత్కరించారు. గౌరవ అధ్యక్షులు గోనే దారుగా పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలనరసయ్య ,జిల్లా అధ్యక్షులు తోడేటి సత్యనారాయణ ,బూర్గంపాడు మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు దాసరి సాంబ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొసనా అంకబాబు



,మండల కమిటీ సభ్యులు తోడేటి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మారాసు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ కిట్లు అందజేత



**బూర్గంపహాడ్, అక్టోబర్ 25 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మర్రికుంట గ్రామ యువతకు ఎస్ఐ రాజ్‌కుమార్, అదనపు ఎస్ఐ నాగభిక్షం నూతన పోలీస్ స్టేషన్ లో వాలీబాల్ కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి చెడు వ్యసనాలకు లోబడకుండా చేస్తాయని అన్నారు.

# మిత్రుడి కుటుంబానికి బాల్య మిత్రుల ఆర్థికసాయం

**ములకలపల్లి, అక్టోబర్ 25(మనం న్యూస్):** మండలంలోని మాదారం గ్రామానికి చెందిన కందుకూరి బాబురావు కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ ఈ నెల 13న మృతి చెందడం జరిగింది. అతను హోటల్ నడుపుతూ జీవనం సాగించేవాడు. 1997 వ సంవత్సరం 10 తరగతి బాల్య మిత్రులు అందరూ



అతని కుటుంబానికి 19000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. వాటిని ఈర్ల రామ్మోహన్ రావు, కీసరి రాములు, వెంకటరమణ, కనుకుంట్ల వెంకటరమణ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు భార్య లలిత, కుమారుడు సందీప్, కుమార్తె సాధనలకు అందించారు. నరకుళ్ల రవిబాబు, సనగపాటి ప్రసాద్, సనగపాటి కవిత, ఈర్ల రామ్మోహన్ రావు, వెంకటరమణ, రాములు, సంధ్య, నాగమణి, చంద్రకళ, వెంకటేశ్వర్లు, దుర్గ, చిన్న బాబురావు, మజార్ ఖాన్, సుమన్, అశోక్ రెడ్డి తదితరులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మల్లు నందిని ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం, అక్టోబర్ 25(మనం న్యూస్):** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు ఉన్నారు.

## వాహనాల తనిఖీల్లో రూ.3.30 లక్షల పట్టివేత – నగదు సీజ్



**ఏన్కూరు, అక్టోబర్ 25(మనం న్యూస్):** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం ఏన్కూరులో ఎస్ఐ బాదావత్ రవి ఆధ్వర్యంలో బుధవారం ఏన్కూరు వాహనాల తనిఖీ చెక్ పోస్ట్ వద్ద తనిఖీల్లో ఒక ట్రాలీ నుండి రూ.2.50 లక్షలు, మరో ఆటో నుండి రూ. 80 వేల నగదును పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, పోలీస సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**– కోలాటాలు,డ్యాన్సులతో మహిళల సందడి**



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 25 (మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కోడళ్ళ బజారులో దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి నిమజ్జనం ఊరేగింపును బుధవారం వైభవంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. డీజే పాటలు, యువతీయువకులు , చిన్నారులు, పెద్దలు ఆటపాటలు, కోలాటాలు, ఆకట్టుకున్నాయి. పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు కాలనీవాసుల నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు నిర్వా కమిటీ సభ్యులు పిట్టల పాపారావు చెక్కల రామ్మూర్తి పులిగుజ్జు శ్రీను పులుగుజ్జు నాగేష్ చింతల వీరబాబు మల్లెబోయిన రవి ఆమంచి గోపి పులిగుజ్జు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

## వెంటనే ఎరియర్స్, లాభాల వాటా చెల్లించాలి
## సింగరేణి రిటైర్డ్ కార్మికుల డిమాండ్



**మణుగూరు, అక్టోబర్ 25 (మనం న్యూస్) :** సిరుల తల్లి సింగరేణిని రేయనక పగలనక లాభాల బాటలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమించిన తమను ఉద్యోగం నుంచి పదవీ విరమణ పొందిన తర్వాత పట్టించుకోకపోవడం సరికాదని మణుగూరు సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాల వాటా, ఏరియర్స్ తో పాటు దీపావళి బోనస్ డిక్లరేషన్లో జాప్యం చేస్తూ తమతో పని అయిపోయిందన్నట్లు వ్యవహరిస్తోందని రిటైర్డ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అంబేద్కర్ సెంటర్లో వారు మాట్లాడుతూ దాదాపు 2వేల కోట్లకు పైగా లాభాల్లో ఉన్న సింగరేణి రిటైర్డ్ కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాట, దీపావళి బోనస్ 2022 మార్చి నుంచి 2023 మార్చి వరకు రావాల్సినవి చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. 2021 జూలైలో 10వ వెజ్ బోర్డు ఏరియర్స్ దిగిపోయిన కార్మికులకు నేటి వరకూ చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణి యాజమాన్యం రిటైర్డ్ కార్మికుల విషయంలో తీవ్ర నష్టాల్లో ఉన్నట్లు వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ భాగస్వామ్యంతోనే కావాలనే యాజమాన్యం రిటైర్డ్ కార్మికులను పట్టించుకోవడం లేదని దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నానుని హెచ్చరించారు. రిటైర్డ్ కార్మికుల పించన్ ఫిక్సేషన్ చేయడంతో పాటు రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇలాంటి కక్షపూరిత, నిర్లక్ష్యపు పద్ధతి వీడి రిటైర్డ్ కార్మికుల వల్ల సానుకూల వైఖరి అవలంభించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సామా శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, బైరి శ్రీనివాస్, శివరావు, ఎండి .ఇమాముద్దీన్, శేఖర్, తిరుపతిరెడ్డి, రామయ్య, దేవుడు తదితరులు ఉన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించండి

## మార్క్సిస్ట్ విశ్లేషకులు జి భార్గవ్ పిలుపు




**ఖమ్మం, అక్టోబర్ 25(మనం బ్యూరో):** మనువాద బిజెపి, సంఘ్ పరివార్ శక్తుల మతోన్మాద ఫాసిస్ట్ ప్రమాదం దేశంలో తీవ్రంగా ముంచుకొస్తున్న తరుణంలో లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష, విప్లవ కమ్యూనిస్ట్ శక్తులు ఐక్యంగా ఎన్నికలలో కలిసి పనిచేయాలని ప్రముఖ మార్క్సిస్ట్ విశ్లేషకులు భార్గవ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల జనరల్ బాడీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రమ అధ్యక్షతన జరిగింది. ముఖ్య వక్తగా హాజరైన జి భార్గవ్ ప్రసంగిస్తూ,. బిజెపి టిఆర్ఎస్ ఎంఐఎం ఆఫ్ పార్టీలు బీటింగా మారాయని, బిఆర్యస్ 8 ఏళ్లలో బిజెపి తెచ్చిన ప్రతి ప్రజావ్యతిరేకమైన బిల్లుకు మద్దతు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ కు ఒక రాజకీయ లక్ష్యం నిలకడగలిగిన సిద్ధాంతమేమీ లేదని, కేవలం అవకాశవాదమే తన సిద్ధాంతంగా ఉందని, కనీస ప్రజాస్వామ్యం కూడా లేకుండా పరిపాలిస్తున్నారని ఆయన విమర్శించారు. బూర్జు వా ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజలందరికీ ప్రా తినిధ్యం వహించాల్సి ఉంటుందని, కానీ నేడున్న ఫాసిస్ట్ మనువాద మతోన్మాద, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు తమకు అనుకూలమైన శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తాయని ఆయనన్నారు. ఎన్ఆర్ సి, సిఏఏ, ఎన్పిఆర్ బిల్లులు తెచ్చి మైనారిటీ వర్గాలకు పౌరసత్వం ఓటు హక్కు లేకుండా చేయాలని చూసి మోడీ ప్రభుత్వం కొంత అబాసు పాలైందని ఆయనన్నారు. బి జె పి ప్రభుత్వం ప్రస్తుత భారత రాజ్యాంగాన్ని, పౌరులకున్న ప్రాథమిక హక్కులను రద్దు చేయుటకు కుట్ర చేస్తుందన్నారు. ప్రజల హక్కులను ఎన్నికైన ప్రభుత్వాలు హరించుటకు పూనుకుంటే ఆ ప్రజా వ్యతిరేఖ ప్రభుత్వా లను రద్దు చేసే హక్కు సుప్రీం కోర్టు ఉందని ఆయనన్నారు. ప్రభు త్వాలు రాజ్యాంగానికి లోబడి ఉండాలన్నారు. నేడు మత తత్వమే ప్రచండంగా కుల తత్వలను రెచ్చగొడుతుందన్నారు. నేడు దేశం ఆర్ ఎస్ ఎస్ భావజాలం పెత్తనం కింద బతుకుతుందన్నారు. సమాజంలో నియం తృత్వ శక్తులకు మద్దతు ఉందని, అలాంటి శక్తులను ఓడించాలని ఆయనన్నారు. బూర్జు వా ప్రజాస్వామ్యంలో సంక్షేమ రాజ్యం ఇస్తున్న పథకాల కై, సమస్యల సాధనకై ప్రజలను సిద్ధం చేయాలన్నారు.1990 తర్వాత ప్రగతిశీల శక్తులు కమ్యూనిస్టులు, లౌకిక శక్తులు ఆత్మ రక్షణలో పట్టాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు అంతిమంగా పెట్టుబడిదారీ వ్యవస్థను కోలదోసి సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పటం లక్ష్యంగా పనిచేస్తారని అయితే ప్రస్తుత సమాజంలో బూర్జ ప్రజాస్వామ్యంలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని ప్రజా ఉద్యమాల్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు దేశంలో జరుగుతున్న ఎన్నికలలో కమ్యూనిస్టులు మతోన్మాద శక్తులకు, పెట్టుబడిదారీ కార్పొరేట్ వర్గాలకు వ్యతిరేకంగా ఐక్యంగా కలిసి పని చేయాలని, అంతిమ లక్ష్యం కై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్,కెచ్చల రంగయ్య, రాయల చంద్రశేఖర్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు,పా యం చిన్న చంద్రన్న, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, వి ప్రభాకర్, కే సూర్యం,ఎస్ ఎల్ పద్మ ఎం హన్మేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరాస్వామి మృతికి నివాళి

## నాగరాజు కుటుంబానికి పరామర్శ, సానుభూతి



**కల్లూరు, అక్టోబర్ 25(మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వ్యక్తి గత సహాయకులు ( పి.ఎ ) జి.నాగరాజు తండ్రి గోపాలం వీరస్వామి (మాజీ ఆర్మీ) బుధవారం తెల్లవారుజామున వారి స్వగ్రామం కల్లూరు లో పరమపదించారు .ఈ విషయం తెలియగానే ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో క్యాంప్ కార్యాలయం సిబ్బంది, శ్రేయోభిలాషులు కల్లూరు వెళ్లి వీరాస్వామి భౌతిక కాయాన్ని సందర్శించి, పూల మాల వేసి, సంతాపం తెలిపారు. ఘనంగా నివాలర్పించారు. కుటుంబ సభ్యులు నాగరాజు, ప్రవీణ్ తదితరులను పరామర్శించి, వారిని ఓదార్చారు. తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, పోలోజు సుధాకరా చారి, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు , మందపాటి వెంకటేశ్వరరావు , తాళ్లూరి హరీష్ , పాల్వంచ రాజేష్ , చీకటి రాంబాబు గారు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో పోలీసుల కవాత్

## గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తాం
## నిర్భయంగా ఓటర్లు తమ ఓటును వినియోగించుకోండి
## ఖమ్మం రూరల్ ఏసిపి బసవ రెడ్డి



**కూసుమంచి, అక్టోబర్ 25 (మనం న్యూస్) :** కుసుమంచి మండల కేంద్రంలో ఖమ్మం రూరల్ ఏసిపి బస్వా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు, సి ఆర్ పి ఎఫ్ జవాన్లతో కవాత్ నిర్వహించారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లోను, గ్రామంలోని పలు వీధుల్లోనూ ఈ కవాత్ ప్రదర్శనను పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి బస్వారెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో వచ్చే నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు ప్రజలకు భద్రత కల్పిస్తామన్నారు. ఓటర్లు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో ఏసిపి బస్వా రెడ్డి ,సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సర్వనన్ ఇద్దరూ ఇన్స్పెక్టర్లు కంది జితేందర్ రెడ్డి, రాజిరెడ్డి, నలుగురు ఎస్సలు రమేష్ కుమార్, వరాల శ్రీనివాసరావు, సతీష్, వెంకటకృష్ణ, నాలుగు పోలీస్ స్టేషన్ల సిబ్బంది 50 మంది సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ ఇద్దరూ తదితరులు బందోబస్తులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు , వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ , శంకర్ , శ్రీనివాసరావు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్యోతి స్వరూప అన్న ప్రసాద సేవా సమితి భూమి పూజ



**ఖమ్మం, అక్టోబర్ 25(మనం న్యూస్):** శ్రీ జ్యోతి స్వరూప అన్న ప్రసాద సేవా సమితి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా లోని మమత హాస్పిటల్ రోడ్డు నందు లకారం పార్క్ సర్కిల్ దగ్గర బోయపాటి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వామి గుడి ప్రధాన అర్చకులు శ్రీ నారాయణ నంబూద్రి, నందుల నరసింహమూర్తి చేతుల మీద పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ నల్లగట్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తోటకూరి శివయ్య, ట్రెజరీ బోయపాటి శ్రీను, పరుచూరి రామకృష్ణ, ముత్తినేని సత్యం, గురజాల ప్రసాద్ మరియు పాల్గొన్నారు.

**మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నరసింహారావు మృతి**

దమ్మపేట, అక్టోబర్ 25(మనం న్యూస్): దమ్మపేట గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వలసాల నరసింహారావు బుధవారం తెల్లవారుజామున హైదరాబాదులో గుండెపోటుతో మరణించారు. వారికి మృతికి మున్నూరు కాపు సంఘం బాధ్యులు చిన్న శెట్టి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వలసల నరసింహారావు మృతి కాపు సంఘానికి తీరని లోటు అని వారన్నారు. నరసింహారావు వెటర్నరీ అసిస్టెంట్గా బాధ్యతలు వహిస్తున్నప్పుడు వృత్తి పట్ల చాలా అంకితభావంతో పనిచేసేవారని వారి మృతికి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్టు వారు తెలియజేశారు. ఈ సంతాపం వ్యక్తం చేసిన వారిలో చినశెట్టి గోపి చినశెట్టి అప్పారావు పగడాల రాంబాబు చిన్న శెట్టి చిట్టిబాబు కోరుకొండ భాస్కరరావు మురహరి నాగరాజు మురహరి రాంబాబు చెవ్వ వెంకట్ చవ్వా పోలయ్య బండారి సూర్యనారాయణ సుధా పల్లి నాగరాజు మనం రిపోర్టర్ తోట మల్లేశ్వరరావు తదితరులు తెలియజేశారు

# బీజేపీ విధానాలతో దళితులపై పెరుగుతున్న దాడులు

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు
సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్న బీజేపీ
వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్
కోటి సంతకాలతో డిసెంబర్ 4 న చలో ఢిల్లీ



**ఖమ్మం, అక్టోబర్ 25(మనం న్యూస్) :** రాజ్యాంగం రిజర్వేషన్లు దళితుల సమగ్రాభివృద్ధికై సామాజిక న్యాయ సాధనకై కోటి సంతకాలతో డిసెంబర్ 4 న చలో ఢిల్లీకి తరలిరావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.బుధవారం ఎన్ ఎస్ పి క్యాంపు మంచి కంటి ఫంక్షన్ హాల్ లో కేవీపీఎస్, ఏఐఏడబ్ల్యూయూ, డిహెచ్ పిఎస్ బికెఎంయూ ల సంయుక్త ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు కేవీపీఎస్, డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నందిపాటి మనోహర్, మంద వెంకటేశ్వర్లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర్య తర్వాత ఇంకా దళితులపై దాడులు జరగడం శోచనీయం అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 300 రెట్లు దాడులు పెరిగాయన్నారు. దళితుల కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు వారి దరిచేరలేదాని అన్నారు. తిరోగమన భావజాలం కలిగిన బిజెపి నేతృతములోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగం రద్దుకు కుట్రలు చేస్తుందన్నారు రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించారనీ ఆవేదన వ్యక్తంచేశారు.పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. రిజర్వేషన్లు సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నదనీ భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్ట జూస్తుందన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి దళితుల అభివృద్ధికి ఖర్చుపెట్టాలన్నారు ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ చట్టాన్ని దేశమంతటా అమలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు ఉపాధిని కల్పిస్తున్న ప్రైవేట్ రంగంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు రద్దు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను తీసివేయాలని కుట్ర పన్నుతున్నారనీ, అభివృద్ధి పేరుతో అసైన్మెంట్ భూములను కిరాతకంగా లాక్కుంటున్నారనీ అసైన్మెంట్ చట్టానికి, తూట్లు పొడుస్తున్నారనీ ఎస్సీ, ఎస్టీ భూముల అభివృద్ధితో పాటుగా 100 రోజుల పని కల్పన కోసం వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారనీ ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నీరుకారుస్తున్నారనీ అన్నారు. బికెఎంయూ, ఏఐఏడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శులు తాటి వెంకటేశ్వర రావు, పొన్నం వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ దళిత గిరిజన మహిళల పైన దాడులు హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయన్నారు కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై అగ్రకుల పెత్తందారుల దాడులు దాడులు పెరుగుతున్నాయని అన్నారు ప్రజలంతా ఐక్యమై ప్రజా ఉద్యమాలను నిర్వహించాలని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాసరావు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల భారతి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుంతెటి వీరభద్రం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమల ప్రసాద్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పగడాల నాగేశ్వరరావు, బివికే ట్రస్టు నాయకులు శ్రీమన్నారాయణ, పెన్షనర్స్ సంఘం నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్.నవీన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గాదె లక్ష్మీనారాయణ, మేకల శ్రీనివాసరావు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ల సాగర్, పాపిట్ల సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నందిగామ కృష్ణ కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా నాయకులు పొన్నెకంటి సంగయ్య, రాధాకృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, ఎస్కే సైదులు, జార్జి, నగేష్, ఉప్పలయ్య, బాలరాజ్, ఉపేందర్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు తరలి రావాలి

- ఎస్సీ వర్గీకరణకు పార్టీలన్నీ నిజాయితీగా మద్దతు ఇవ్వాలి
- వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణబిల్లు ఆమోదించాలి
- రాష్ట్రంలో 14 అసెంబ్లీ సీట్లు మాదిగలకు కేటాయించాలి
- సత్తుపల్లి కాంగ్రెస్ సీటు మాదిగలకు ఇవ్వాలి
- ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**ఖమ్మం, అక్టోబర్ 25(మనం న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం హైదరాబాదులో వచ్చే నెలలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలంతా తరలి రావాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరగకుండా పోరాడుతున్నామన్నారు. అయితే ప్రధాన రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతిస్తున్నామంటూనే నిజాయితీగా వర్గీకరణ సాధనకు సహకరించడం లేదని విమర్శించారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో దశాబ్దాల కాలంగా వర్గీకరణ పట్ల ఆసక్తి చూపకుండా మాదిగలను వంచిస్తున్నారని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఎస్ సి వర్గీకరణ కు సానుకూలం అనీ చెపుతున్న పార్టీలు.. బాధ్యత ను సంక్రమంగా నెరవేర్చడం లేదని, అలా చేసి ఉంటే ఇన్నాళ్ళు వర్గీకరణ కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదున్నారు. వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి అందరూ మద్దతు పలకాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. వర్గీకరణ విషయం లో కెసిఆర్ బాధ్యత మరచి పొయ్యారని వర్గీకరణ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు అఖిల పక్షాన్ని తీసుకెళ్తామని చెప్పి విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్,బిజెపి మాటలు చెప్పి ఆచరణలో విస్మరిస్తున్నారన్నారు.అధికారంలో ఉండి బిజెపి తీర్మానం చేయలేదని తెలిపారు. లిక్కర్ కేసులో కవిత కోసం ఢిల్లీ వెళ్లి ముఖ్యమంత్రి కెసిఆర్ పది రోజులు ఉన్నారని,ఎస్ సి జాతీ కోసం 1 గంట కూడా కేటాయించలేని బిజీ పని, కూతురు జైల్ కి వెళ్లకుండా ఏమి మతలబు చేశారో ఏమోనని ఎద్దేవా చేశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా లేని పార్టీలకు మాదిగ జాతి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోమాదిగల జనాబా పెరిగిందని, 15 శాతం రిజర్వేషన్లు ప్రకారం రాష్ట్రంలో ఉన్న 19 ఎస్సీ రిజర్వుడు సీట్లలో 14 అసెంబ్లీ సీట్లు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. జనరల్ స్థానాలలో కూడా 5 సీట్లు మాదిగలకు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యే సీట్లు మాల- 1 మాదిగ -1 ఇచ్చారని, కానీ జనాభా లెక్కల ప్రకారం 2 సీట్లు మాదిగలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భట్టి విక్రమార్క, రేణుక లు ఇద్దరు కలిసి సత్తుపల్లి సీటు మాదిగ లకు సీట్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, కొండూరు సుధాకర్ కు సతుపల్లి లో టిక్కెట్ రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. మాదిగలకు అన్యాయం చేసే రాజకీయ పార్టీలకు వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం చెప్తామని మందకృష్ణ మాదిగ తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంఎస్పి నాయకులు గుండెపాక నరసయ్య, క్రాంతి, రాజయ్య, కూరపాటి సునీల్, ఎం ఎస్ పి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 29న జరిగే సిపిఐ సమావేశాన్ని జయప్రదం చేయండి

సిపిఐ నాయకులు ఎస్ కె జానిమియా

**ఖమ్మం, అక్టోబర్ 25(మనం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం నియోజక వర్గ సమావేశం ఈ నెల 29న ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కె. జానిమియా కోరారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజక వర్గ కౌన్సిల్, కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జానిమియా మాట్లాడుతూ నవంబరు 30న జరగనున్న తెలంగాణ శాసన సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు నియోజక వర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని ఆయన తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులను ప్రజలకు వివరించి చైతన్య వంతులను చేసే క్రమంలో సిపిఐ సభలు, సమావేశాలు నిర్వహించనుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, బోడా వీరన్న పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయం

వైరాని దళిత బంధు పైలట్ ప్రాజెక్టు చేసేందుకు కృషి చేస్తా

వైరాలో మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో బాణోత్ మదన్ లాల్



**వైరా టౌన్, అక్టోబర్ 25(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు. బుధవారం వైరా లో పరుచూరి గార్డెన్ లో జరిగిన వైరా మండల మున్సిపాలిటీ పరిధిలోని మాదిగ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదన్ లాల్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి పది లక్షల రూపాయలతో ఆర్థిక చేయూతను అందించి వారి కాళ్లపై నిలబడే విధంగా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. అదేవిధంగా వైరా నియోజకవర్గాన్ని దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా చేసేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా దళిత బంధు అందించేందుకు నిరంతరం పోరాటం చేస్తాను అన్నారు . అదేవిధంగా నిజమైన లబ్ధిదారులను ప్రజల సమక్షంలోనే ఎంపిక చేసి దళిత బంధువును అందించడం జరుగుతుందని మదన్ లాల్ తెలిపారు. ఎవరు దళారులను నమ్మొద్దని ఎక్కడైనా దళారులు ప్రభుత్వ పథకాల పేరుతో తప్పుడు విషయాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు మరింత ఉపయోగంగా ముందుకు పోతుందని తెలిపారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు యాతాకుల భాస్కరరావు, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ,కౌన్సిలర్ దారేల్లి పవిత్ర కుమారి ,కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు ,మదేల రవి ,జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు లాల్ మహమ్మద్, చిలకా కోటయ్య ,,గరికపాడు సర్పంచ్ కోట ఎలీషా,, ఆదూరి ప్రేమ్ కుమార్, దాసరి శ్రీనివాసరావు, వేల్పుల మురళి, నందిగామ మనోహర్, అయినాల కరకరత్నం, మన్యం సత్యానందం, మోటపోతుల సురేష్, అప్పం సురేష్, కామినేని శ్రీనివాస్ రావు,దొంతేబొయన వెంకటేశ్వర్లు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మొన్నటిదాకా పాలేరు...

## నేడు ఖమ్మం ప్రజల కాళ్లు కడుతుతారా... తుమ్మలపై పువ్వాడ అజయ్ సెటైర్లు

**ఖమ్మం, అక్టోబర్ 25(మనం న్యూస్) :** ఇక్కడ ఒక పెద్ద మనిషి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు.. పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అని తిరిగి తిరిగి.. ఇప్పుడు కొత్తగా ఖమ్మం ప్రజల కాళ్ళు కడుగుతా అని కొత్త రాగం ఎత్తుకోవడం విచిత్రంగా ఉందని మాజీ మంత్రి తుమ్మలపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సెటైర్లు వేశారు. ఖమ్మం నగరంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఖానాపురం హవేలీ పరిధిలోని డివిజన్ ల బూత్ లెవెల్ కమిటీ సమావేశంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా దగ్గర ఉన్నొల్లు అంత రౌడీలు, దొంగలు అంటూ విచక్షణా రహితంగా మాట్లాడుతున్నారు.. మా దగ్గర ఉన్న వాళ్ళు కేవలం ప్రగతి ని కాంక్షించే వాళ్ళు.. ముమ్మాటికీ వాళ్లు అద్భుతంగా పేద ప్రజల అభ్యున్నతి కోసమే పని చేస్తున్నారు. మీ దగ్గర ఉన్నోల్లు పత్తిత్తులా..? కేంద్ర సెంట్రల్ బ్యాంక్ ను నట్టేట ముంచి నిట్ట నిలువునా దోచుకున్న వాళ్ళు.. రౌడీ షీటర్ లు, ప్రజల ఆస్తులు దోచుకున్నవారే ఉన్నారన్నారు. మీరు పదవులు ఇచ్చినోళ్ళు సమర్థులు.. మేము పదవులు ఇస్తే అసమర్థులా అని ప్రశ్నించారు..? మా దగ్గర ప్రజల కోసం పని చేసే వాళ్ళు.. బలహీన వర్గాల కు చెందిన వారే ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో పోలీస్ లను జిప్ ల ముందు ఉరికిస్తా అని అంటున్నాడు.. పోలీస్ వ్యవస్థ వాళ్ళ పని వాళ్ళు చేస్తారు... వారి విధులను కూడా నువ్వే నిర్ణయిస్తావా.. నేను ఏది చెయ్యమంటే అది చేస్తారా.. కొంచం అయినా బుద్ది ఉండాలి కదా. వాళ్ల అధ్వర్యంలో పేదల గుడిసెలు నిర్దాక్షిణ్యంగా పికేశారు.. కానీ నేను ఎవ్వరి గుడిసెలు పికలేదు.. వాళ్లకు రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుండి డబ్బులు కూడా ఇప్పించానన్నారు. మనం ఎవ్వరికీ భయపడాల్సిన పని లేదు.. మనం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించే పని లో ప్రతిఒక్కరూ నిమగ్నం కావాలని కోరారు. రాజకీయాల్లోకి వచ్చింది కేవలం అభివృద్ధి చేయడానికే తప్ప ఎవరి మీద ప్రతీకారం తీర్చుకోవడం మా అభిమతం కాదు.



అభివృద్ధి మాత్రమే మా ఎజెండా అని అన్నారు. ఢిల్లీ నుండి గల్లీ దాకా ఏ సర్వే తీసుకున్నా బిఆర్ఎస్ పార్టీ యే గెలుస్తుందని రిపోర్టు ఉంది. అందులో మనం ఉండాలి అంటే ప్రతి నాయకుడు, కార్యకర్తలు మీ మీ డివిజన్ లో కథనరంగంలోకి దిగాలన్నారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, దండా జ్యోతి రెడ్డి, నాగండ్ల కోటి, కూరాకుల వలరాజ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి రావు, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, వల్లభనేని రామారావు, మేకల సుగుణ రావు, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, సరిపుడి సతీష్, నాగుల్ మీరా, తొట్టి కోమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం

## భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య ప్రచారం



**మధిర, అక్టోబర్ 25(మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తు ఆయన తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామన్నారు. మల్లు భట్టి విక్రమార్కకు మంత్రివర్గంలో ప్రథమ స్థానం ఉంటుందని, మదిరను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగా హనుమంతరావు, కర్ణాటి రామారావు, అద్దంకి రవికుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల వైద్యం అందుబాటులో ఉండేలా చూస్తాం :యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ హామీ ఇచ్చారు. బుధవారం మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాఘవాపురం, మాల బంజర, గొల్లగూడెం తదితర గ్రామాలలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ, మండలంలో సాయంత్రం నాలుగు దాటితే ప్రభుత్వ వైద్యం అందడం లేదని రాత్రి సమయాలలో అత్యవసరంగా వైద్యం అవసరం వస్తే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, అదే విధంగా సుమారు 24 కోట్ల రూపాయలతో నిర్మించిన సింగభూపాలెం చెరువు వలన రైతులకు పెద్దగా ఒనగూరింది ఏమీ లేదని కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినా, అదనంగా ఒక ఎకరానికి కూడా నీరు అందడం లేదన్నారు. సదరు సింగభూపాలెం చెరువు పనులపై బహిరంగ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు బీఎస్పీ అధికారంలోకి వచ్చాక భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం సాగుభూమి ఇస్తామని,వరి పండించే పేద రైతులకు ఉచిత బోరు,3000 మద్దతు ధరను అందజేస్తామని ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయల వడ్డీ లేని వ్యవసాయ రుణాలు, ఐదు లక్షల వరకు స్వల్ప వడ్డీతో రుణాలు అందజేస్తామని,



ధరణి పోర్టల్ ను రద్దుచేసి పోడు భూములకు పట్టాలిస్తామని, అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారు.ప్రజలు మార్పును కోరుకుని తన ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండేటి ఆదినారాయణ,సిద్ధల నాగేష్,గుండేటి నాగరాజు, మురిపిటి సర్వయ్య,తాళ్లూరి వస్తాజ్,మొరిపెట్టి దుర్గారావు,తరగం రవీందర్,సిద్ధల వంశీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు సిరంజీలు అందజేత



**ఆళ్లపల్లి అక్టోబర్ 25 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిరంజీల కొరత కారణంగా వచ్చే రోగుల అవసరాన్ని గుర్తించి మండల కేంద్రంలోని ఆళ్ళపల్లి, మర్కోడు గ్రామ పంచాయతీల కార్యదర్శులు రాసమళ్ల ప్రవీణ్ కుమార్, తాటి నాగరాజు స్థానిక ఎంపీఓ బి.శ్రీనివాసరావు చేతుల మీదుగా 14 సిరంజీ డబ్బాలు వైద్యాధికారి అర్వపల్లి రేవంత్ కు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కోడు సర్పంచ్ శంకర్ బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈశ్వర్ వెంకటేశ్, అన్వేష్, జీవన్, ఫార్మసిస్ట్ వి.విజయ, తదితరులు పాల్గొన్నారు.


# అమ్మవారి లడ్డూ రూ.66వేలు



**ఏన్కూరు, అక్టోబర్ 25(మనం న్యూస్):** ఏన్కూరు శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి లడ్డూ రికార్డు ధర పలికింది. మంగళవారం రాత్రి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజుల పూజల అనంతరం అమ్మవారి నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వాహకులు లడ్డూ పాట నిర్వహించారు. గత 16 సంవత్సరాలుగా దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండగా 16 కేజీల లడ్డూ వేలంపాట నిర్వహించారు. పోటాపోటీగా సాగిన ఈ వేలం పాటలో ఏన్కూరుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు రూ.66,500 రూపాయలకు అమ్మవారి లడ్డూను దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు చందమామ నరసింహారావు, పొన్నం హరికృష్ణ, మాదినేని లెనిన్, వేముల రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

## - కోలాటాలు,డ్యాన్సులతో మహిళల సందడి



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 25(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లోని ఆటోనగర్ కాలనీలో దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి నిమజ్జనం ఊరేగింపును బుధవారం వైభవంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. డీజే పాటలు, యువతీయువకులు , చిన్నారులు, పెద్దలు ఆటపాటలు, కోలాటాలు, ఆకట్టుకున్నాయి. పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు కాలనీవాసుల నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుద్ధి వంశీ వేణు రామకృష్ణ దినేష్ భరత్ కార్తీక్ కాలనీవాసులు బుద్ధి భాస్కర్ ,కిషోర్, అశోక్, మోహన్ రావు, సారధి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

...ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి .. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 25(మనం బ్యూరో):** ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, అర్హత గల ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకొనేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లాలో ఓటర్లను చైతన్యపరచడానికి ఏర్పాటుచేసిన ఓటరు చైతన్య రథాలను బుధవారం నూతన కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు చెందిన సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి, జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన, సి విజిల్ యాప్, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికలపై ప్రజల్లో తమ ఆట పాట ద్వారా చైతన్యం కల్పించేలా ప్రణాళిక చేపట్టి, కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఓటు విలువ, ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై వివరిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమని చైతన్యం తేవాలన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో సి విజిల్ యాప్ వినియోగంపై అవగాహన చేపట్టాలని, పెద్దసంఖ్యలో యువత డౌన్లోడ్ చేసుకునేలా తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించే నాటికను సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించగా, కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, సాంస్కృతిక సారథి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్, పోలీస్ అతిథి గృహం ప్రారంభం

ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా.వినీత్ జి



**ఇల్లందు, అక్టోబర్ 25 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌ను, గెస్ట్ హౌస్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి బుధవారం ప్రారంభించారు. ప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు గాను జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన పోలీసుల కుటుంబాలలో ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబ సభ్యులకు ఇట్టి బంకులలో జీవనోపాధి కల్పించనున్నామని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వివిధ రకాల బందోబస్త్ లకు ఇల్లందు పట్టణానికి వేరే ప్రాంతాల నుంచి వచ్చే పోలీసుల కోసం ఏర్పాటుచేసిన అతిథి గృహాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పోలీస్ అధికారులు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, సబ్ డివిజన్ సిఐలు కరుణాకర్, రవీందర్, ఇంద్రశేనా రెడ్డి ఆర్ఐలు కామరాజు,కృష్ణారావు, ఎస్ఐలు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి భాద్యత

– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 (మనంప్రతినిధి):** పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి భాద్యత అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ (ఫ్లాగ్ డే) కార్యక్రమాలలో భాగంగా అక్టోబర్ 21 నుండి 30వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఇందులో భాగంగానే ఈరోజు సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి ప్రారంభమయ్యి ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద యు టర్న్ తీసుకుని రైల్వే స్టేషన్, బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి విద్యానగర్ కాలనీ బైపాస్ వద్ద యు టర్న్ తీసుకుని తిరిగి పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్, గోధుమ వాగు బ్రిడ్జి మీదుగా రామవరం, 2టౌన్ పోలీస్ స్టేషన్ నుండి రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ సైకిల్ ర్యాలీలో సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ ముగిసిన అనంతరం ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల స్మారక మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎంతోమంది పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛావాయ యువులను పీల్చగలుగుతున్నామని అన్నారు. వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక వ్యాయామం చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఉత్సాహంగా ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్, ఏఎస్పీ భద్రాచలం పరితోష్ పంకజ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, సీఆర్ పిఎఫ్ అధికారులు రితేష్ తాకూర్, సెంటిల్ కుమార్, కమల్ వీర్ యాదవ్, రజిత, సందీప్ రెడ్డి, 6 వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అంజయ్య, డీఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణ మూర్తి, మల్లయ్య స్వామీ, సీతారామ్ మరియు సిఐలు శ్రీనివాస్, నాగరాజు, ఎస్సైలు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మధిర పాలిటెక్నికల్ కాలేజ్ కి చేరిన ఈవీఎంలు సామాగ్రి




**మధిర, అక్టోబర్ 25(మనం న్యూస్):** నవంబర్ 30న జరగబోయే ఎలక్షన్స్ కోసం ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్ధమైంది. దానిలో భాగంగా బుధవారం మధిర నియోజకవర్గ ఎలక్షన్ సంబంధిత ఈవీఎంలను మధిర ఖాజీపురంలోని పాలిటెక్నిక్ కళాశాలకు భారీ బందోబస్తు భద్రతలతో తరలించారు. వాటిని సంబంధిత అధికారులు, రాజకీయ నాయకుల సమక్షంలో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్ఐ ఎండి రఫీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు బీఆర్ఎస్ ప్రముఖుల విందు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 (మనంప్రతినిధి) :**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులకు పాల్వంచ బీఆర్ఎస్ ప్రముఖులు బుధవారం మధ్యాహ్నం విందునిచ్చారు. ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచకు విచ్చేసిన ఎంపీ వద్దిరాజు గౌరవార్థం బీఆర్ఎస్ ప్రముఖులు భూక్యా చందునాయక్ (చంద్రశేఖర్), కిలారి నాగేశ్వరరావులు విందు ఏర్పాటు చేశారు. ఈ విందు సమావేశంలో ఎంపీ రవిచంద్రతో కలిసి ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, వీరారెడ్డి,గుత్తా వెంకటేశ్వరరావు, బండి అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజును పుష్పగుచ్ఛం,శాలువాతో సత్కరించారు.

# పినపాక గడ్డపై గులాబీ జెండా ఎగుర వేద్దాం

బిఆర్ఎస్ మ్యానిఫెస్టో తో ప్రజలకు ఎంతో మేలు
ఎన్నికల ప్రచారంలో రేగా కాంతారావు

**మణుగూరు, అక్టోబర్ 25 (మనం న్యూస్) :** రాబోయే ఎన్నికల్లో పినపాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తనను మూడోసారి ఆశీర్వదిస్తే పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ నూతన మ్యానిఫెస్టో తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మండలం లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు .బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కులవృత్తులను బలోపేతం చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.



# బిఆర్ఎస్ కు షాక్

కాంగ్రెస్‌లో చేరిన కూసుమంచి సర్పంచ్ చెన్నా మోహన్ రావు



**కూసుమంచి, అక్టోబర్ 25(మనం న్యూస్):** కూసుమంచి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ చెన్నా మోహన్ రావు ఆ పార్టీకి షాక్ ఇచ్చి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం రాత్రి కాంగ్రెస్ కండువాలు గప్పి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నగడ్డ రవికుమార్ ,భారీ వీరభద్రం ,కూసుమంచి ఎంపిటిసి మాదాసు ఉపేందర్ ,అరవపల్లి జనార్దన్, దామల పాపారావు ,జూకూరి గోపాలరావు, వెంకట్ రెడ్డి , సుధాకర్ రెడ్డి , ఇందుర్తి వెంకటరెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, మల్లికార్జున, కేశవరెడ్డి, గుండా దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలసానిని సన్మానించిన చర్ల కాంగ్రెస్ నాయకులు

## – ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదు

## –కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : బాలసాని



**చర్ల, అక్టోబర్ 25 (మనం న్యూస్):** ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత బాలసాని లక్ష్మీనారాయణ తొలిసారిగా తన స్వగ్రామమైన వెంకటాపురం వచ్చారు. ఈ సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, బండారుబండారు రామక్రిష్ణ, జడ్ పి టి సి ఇర్ప శాంత, దేవ భక్తుని రామకృష్ణ ఆధ్వర్యంలో చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటాపురంలో ఉన్న బాలసాని నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. అనంతరం బాలసాని ని సాలువాలతో ఘనంగా సత్కరించారు. బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ఆ విషయం ఏ మండలంలో అడిగినా చెబుతారు.తన రాజకీయ చరిత్రలో ఎక్కడా కూడా స్వలాభం కోసం పనిచేయలేదని పెదప్రజల అభివృద్ధి కై పాటుపడ్డనని. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను గుర్తించి వివిధ హోదాలు కల్పించడం జరిగిందన్నారు. తమ కుటుంబ సభ్యులు పార్టీ కోసం పనిచేశారే కానీ ఏనాడు పదవులు ఆశించలేదని, తనని నమ్ముకొని పార్టీలో ఉన్న నాయకులకి పదవులు ఇవ్వటం జరిగిందని అన్నారు. అయితే, తన రాజకీయ జీవితంలో ఏనాడూ ఏ పదవి కావాలని నోరు విడిచి అడగలేదని బాలసాని చెప్పారు. తన సేవలు ఎలా ఉపయోగించుకోవాలి, ఏ బాధ్యతలు అప్పజెప్పాలి అనేది పార్టీ పెద్దలు నిర్ణయిస్తారని వివరించారు. వారి నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని, తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. బాలసానిని కలిసిన వారిలో చీమకుర్తి భద్రం, గుండె పూడి భాస్కర్రావు, కాకా నర్సిరత్న కుమారి,అలవాల బాలు,సుందరి సురేష్,ఉప్పరిగుడం సర్పంచ్ ఎలకం నరేంద్ర,గుండెపూడి సతీష్, పెద్దిరెడ్డి, ఆవుల పుల్లారావు, బూరుగుగడ్డ బసవయ్య, అడబాల సురేష్ తదితరులు కలిశారు

# ఎమ్మెల్యే వనమాతో కలిసి కౌన్సిలర్లతో ఎంపీ వద్దిరాజు భేటీ

## – నవంబర్ 5న కొత్తగూడెం బీఆర్ఎస్ సభను విజయవంతం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 (మనం ప్రతినిధి):** నవంబర్ 5న కొత్తగూడెం బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని కోరుతూ, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమాతో కలిసి మున్సిపల్ కౌన్సిలర్లతో బుధవారం ఎంపీ వద్దిరాజు భేటీ అయ్యారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. బీఆర్ఎస్ సభకు ప్రజలు పెద్దసంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చేలా అంకితభావంతో ముందుకు సాగాలని కౌన్సిలర్లకు ఎంపీ రవిచంద్ర దిశానిర్దేశం చేసారు.కొత్తగూడెంలో నవంబర్ 5వ తేదీన జరిగే బీఆర్ఎస్ సభను విజయవంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు అంకితభావంతో ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న ఈ సభను దిగ్విజయం చేయాల్సిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మిలతో కలిసి కౌన్సిలర్లతో భేటీ అయ్యారు. కొత్తగూడెంలోని తెలంగాణ భవన్ లో సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానికులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చేలా కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలు,కార్యక్రమాలు, అద్భుతమైన మేనిఫెస్టో గురించి విస్తృత ప్రచారం చేయాల్సిందిగా వారికి ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు, సలహాలిచ్చారు.

# కారు గుంజుకున్న దళితబంధు బాధితులు






**కొత్తగూడెం/ జూలూరుపాడు, అక్టోబర్ 25 (మనంప్రతినిధి):** జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంకు చెందిన దళితబంధు బాధితులు తమకు దళితబంధు యూనిట్ ఇప్పిస్తానని నమ్మించి 3లక్షల 50 వేల రూపాయలు తీసుకున్న వ్యక్తికి చెందిన కారును గుంజుకున్న సంఘటన బుధవారం జూలూరుపాడులో చోటు చేసుకుంది. బాధితులు నల్లగట్ల రాములు, నల్లగట్ల జమలయ్యల కథనం ప్రకారం, తమకు దళితబంధు పథకం యూనిట్లు ఇప్పిస్తానని నమ్మబలికిన, కొమ్ముగూడెంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడినని చెప్పుకుని తిరుగుతున్న ఓ వ్యక్తికీ గత నవంబర్ నెలలో 3 లక్షల రూపాయలు చెల్లించామని , ఇప్పటివరకు విడుదలైన దళితబంధు లబ్దిదారుల లిస్ట్ లో తమ పేరు లేకపోవడంతో, తాము కొన్ని రోజులనుండి తమ డబ్బు తమకు ఇప్పించాలని అడుగుతుండగా, రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నాడని, ఇంటి వద్దకు వెళ్ళి తమ డబ్బు తమకు తిరిగి ఇప్పించాలని అడుగుతుండగా తమపై దౌర్జన్యం చేస్తున్నాడని బాధితులు తెలిపారు. బుధవారం తమను మోసం చేస్తున్న వ్యక్తి కారులో జల్సాగా తిరుగుతుండగా బాధితులు కారును తమ అధీనంలోకి తీసుకున్నారు. తమ డబ్బు తమకు ఇచ్చి కారు తీసుకెళ్ళాల్సిందిగా తెలిపినట్లు తెలిపారు. అసలే దళితబంధు అంశం ఉభయజిల్లాల్లో చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జూలూరుపాడు మండలంలో జరిగిన సంఘటన సంచలనంగా మారింది.

# ముగ్గురు బైక్ దొంగలు అరెస్ట్

**భద్రాచలం, అక్టోబర్ 25( మనం న్యూస్ ):** భద్రాచలం వెంకటేశ్వర కాలనీ కి చెందిన అరికల రాజా శేఖర్ తండ్రి రమేష్ , 33 సం రాలు అనే వ్యక్తి తన యొక్క పల్సర్ కంపెనీ కి చెందిన 150 సీసీ బైక్ ను తన ఇంటి ముందు నిలిపి ఉంచగా ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు అని పిర్యాదు చేయటం జరిగిందని పట్టణ ఎస్ఐ పివి రావు ఒక ప్రకటనలో తెలిపారు.అట్టి పిర్యాదు లో భాగంగా బుధవారం నాడు ఫారెస్ట్ చెక్ పోస్ట్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ,భద్రాచలం వైపు నుండి సారపాక వైపు పల్సర్ బైక్ పై వెళ్తున్న బానోత్ మోహన్ అనే వ్యక్తిని అపి వాహన పత్రాలు ను చూపమని అడుగ్గాగా అతను పొంతన లేని సమాదానాలు చెప్పగా అదుపులోనికి తీసుకొని విచారించగా,అది దొంగిలించిన వాహనం అని చెప్పగా అక్కడ అందుబాటులో ఉన్న పంచులు సమక్షంలో వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతనిని అడుగ్గా అతనితో పాటు దొంగతనమునకు పాల్పడిన వారిలో తుర్రం వెంకటేశ్వర్లు, బోయిని దుర్గ ప్రసాద్, తుర్రం యుగంధర్ లు ఉన్నారని చెప్పి ఒప్పుకోనగా వారిని వెతకగా తుర్రం యుగంధర్ అనే వ్యక్తి పరారిలో ఉన్నారు.మిగతా ఇద్దరినీ అదుపులో తీసుకొని విచారించి మొత్తం ముగ్గురు వ్యక్తులు ని కోర్ట్ నందు హాజరు పరిచటం జరిగింది అని పట్టణ ఎస్ఐ పివి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# రెబల్ అభ్యర్థి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు

## – టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 ( మనంప్రతినిధి) :** పార్టీ టికెట్ రాకుంటే రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ జరుగుతున్న ప్రచారంపై టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు క్లారిటీ ఇచ్చారు. తన తాత, తండ్రి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారని వారి బాటలోనే తాను పార్టీకి విధేయుడిగా ఉంటానని స్పష్టం చేశారు. కొంతమంది కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి మొదటి నుండి పార్టీలోనే ఉంటు అనునిత్యం నియోజకవర్గ కార్యకర్తలతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ విషయంలో అన్యాయం చేయదన్నారు. బీసీ కోటాలో తనకు టికెట్ వస్తుందనే నమ్మకం ఉందని తాను రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానని జరుగుతున్న ప్రచారానికి తనకు సంబంధం లేదని, పార్టీకి విధేయుడిగా, పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తానన్నారు.

# ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష, జరిమానా

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 (మనంప్రతినిధి) :** ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విదిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (పోక్సో స్పెషల్ జడ్జ్) ఏం . శ్యామ్ శ్రీ బుధ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2021 నవంబర్ 20న గుమ్మగూడెం కు చెందిన ఆవుల వెంకట్ రెడ్డి పై స్కూల్ లో చదువుతున్న మైనర్ అమ్మాయిలను లైంగికొగా వేధిస్తున్నాడని, అసభ్యంగా ప్రవర్తించారని చర్ల మండలం తేగడ ప్రధానోపాధ్యా యురాలు, చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి, ఆప్పటి సబ్ ఇన్స్పెక్టర్ టి.వెంకటప్పయ్య కోర్టులో ఆవుల వెంకట రెడ్డి పై చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో పన్నెండు మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కాగా సెక్షన్ 8 ఆఫ్ పోక్సో ఆక్ట్ ప్రకారం మూడు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం.హరి గోపాల్, పి. ఎస్ చర్ల కోర్టు డ్యూటీ ఆఫీసర్(పి. సి )జి సైదులు సహకరించారు.



# ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**సత్తుపల్లి, అక్టోబర్ 25(మనం న్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యపై తమకున్న నమ్మకం, బిఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో గంగారం గ్రామంలో అయోధ్య నగర్ కు చెందిన పలు కుటుంబాలు భారీగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాలను అభివృద్ధి చేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పనిచేయాల సంకల్పంతో పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు,ఈ కార్యక్రమంలో వాసుదేవరావు పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు,....

